# శీతా యోగం

ఇచ్ఛాపురపు జగన్నాథరావు

## ప్రొఫెసర్ (రిటైర్డ్) గోపాలరావు పైపు వెలిగించి పడక కుర్చీలో జారబడి మరోసారి టైమ్ చూసుకున్నాడు.

"ఎన్నిసార్లు చూసినా ఏం ప్రయోజనం?....రైలింకా రాలేదుగా!" అన్నాడు మాధవరావు.

గోపాలరావు ఒకసారి పైపు పీల్చి పొగ వొదిలాడు. "ప్రయోజనం ఏమిటని అడిగావు కనుక చెపుతున్నాను. అటు రైల్వేవారి టైమ్ టేబిలుందా? నా చేతికి గడియారం ఉందా? దీన్నిబట్టి రైలెంత ఆలస్యం అయిందో తెలిసిందా? ఇది ప్రయోజనం కాదూ?" అన్నాడు.

మాధవరావు జవాబివ్వకుండా కొంచెం సేపు అటూ ఇటూ పచారుచేసి వరండాలోకి వెళ్ళి, నిమిషం నిలబడి మళ్ళీ లోపలికి వొచ్చాడు.

"రైలు జాడ ఏమీ లేదూ?" అన్నాడు గోపాలరావు.

"ఉంటే చెప్పనూ?" అన్నాడు మాధవరావు

"చూడూ! అనవసరంగా నువ్వు బాధపడకు. మరో గడియో క్షణమో. రైలు వస్తుంది. కాదు వెళ్ళిందా?... అయితే మరో పదిహేను నిమిషాల్లో రానూ వొస్తుంది. కూర్చో! కావాలంటే ఓ బీడి తాగు" అన్నాడు గోపాలరావు.

"ఆరవకుండా బీడి ముట్టే అలవాటు లేదు...అది నీకూ తెలుసును" అన్నాడు మాధవరావు.

రెండు నిమిషాలు నిశ్శబ్దంగా గడిచిపోయాయి. మాధవరావు పచారు చేస్తూనే ఉన్నాడు. గోపాలరావు (ముద్దుగా గోపాలం) తాపీగా పైపు కాలుస్తూనే ఉన్నాడు.

దూరంగా రైలు కూత వినిపించడంతో ఇద్దరూ ఒక్కసారి వరండామీదికి వొచ్చి రైలుకోసం చూశారు. కొండలకీ లోయలకీ అవతల పచ్చటి పొలాల మధ్య వాగులు కమ్ముకుంటూ రైలు వస్తూంది. అది మరో కొండకి అవతల కనుమరుగయ్యేదాకా ఇద్దరూ అటే చూసి, ఆ తరువాత లోపలికి వచ్చేరు.

మళ్ళీ రెండు నిమిషాల తరువాత మాధవరావు. "గోపాలం! సమయం దగ్గర పడుతూన్నకొద్దీ నాకేమిటో నెర్వస్‌నెస్ ఎక్కువ అవుతోంది" అన్నాడు.

గోపాలం చిరునవ్వుతో "నేను రిసెర్చి చేస్తోన్నప్పుడు నాకు అలాగే అనిపించేదిలే! ఒకసారి—" అని ఏదో అనబోతోంటే మాధవరావు కలుగజేసుకుని 'నీ రిసెర్చి రోజుల్లో ఎప్పుడో జరిగిన కథలు—"

"కథలు కావు మాధవరావ్! నిజంగా జరిగిన విషయాలు"

"అర్రెరె - నిజంగా జరిగిన విషయాలు—వినే శక్తిలేదు...." అన్నాడు.

"ఇంతకీ ఏమిటి నీ భయం?" అన్నాడు గోపాలం.

"అలా అడిగితే ఏం చెప్పను? .... హాయిగా రిటైరై నువ్వూ, ఉద్యోగం పొయ్యిలే అని నేనూ కలిసి సుఖంగా జీవితం గడిపేస్తున్నాము. ఇప్పటిదాకా మన వినోదాలూ, మన విలాసాలూ మనం చూసుకుంటూ మన జీవితాలని మనం జీవిస్తున్నాం"

గోపాలం కళ్ళు మూసుకున్నాడు - ఈ వాదన మరో రూపంలో దే అయినా ఇంతకు ముందుదే.

కాని మాధవరావు ఊరుకోలేదు - అతనికి లోపల ఏదో భయంకన్నా, బాధగా ఉంది.

"ఈ వేళ మనం మరొక జీవితంతో ఆడుకోడానికి ప్రయత్నిస్తున్నాం..."

గోపాలం కళ్ళు తెరిచి "ఒకటి కాదయ్యా కనీసం రెండు" అన్నాడు.


కొంచెం గాభరాపడి. "అవును.... అలా ఆడుకోడానికి మనకి హక్కేమిటి ఉంది? మన చదరంగపు పావులు కాదు వాళ్ళు!" అన్నాడు మాధవరావు.

"నువ్వు చెప్పినదంతా నిజం" అన్నాడు గోపాలం ఒక నిశ్చయానికి వొచ్చినట్టు.

'అయితే.... ఇంక మన ప్లాన్ — ఆపేద్దామా?' అన్నాడు మాధవరావు.

గోపాలం నవ్వేడు.

చూడు మాధవరావూ! మనకే హక్కూ—




లేదని మనం దేశ్వళం ... అంగీకరించాగా, మిగిలిన ప్లాన్ అసాధ్యం కాదు" అన్నాడు.

"కాని ..."

"అదీ కాక జైలు వొచ్చింది.... సాయంత్రం మరో జైలు వొస్తుంది .. ఏ విధంగా మన ప్లాన్‌లో మనం చేసే దంతా ముగిసిం... చదరంగపు పావులయితే మనం ఉంచినచోట ఉంటాయి గాని... జీవితాలాగ కాదు."

ఆలోచించి మాధవరావు." అవును ... కాని అన్నీ మించిపోలేదుగా! ఇదంతా మనం ఆపేందుకు ఇంకా వీలు ఉంది " అన్నాడు

" ... వొద్దు—ఇంక నువ్వూ నేనూ వెనక్కి జారుకుని కూర్చోడమే. మనం చేసే దేమిలేదు.... కానున్నవి వాటంతటవే అవుతాయి"

"కాని గోపాలం! పరిస్థితి విషమించి... కథ అడ్డం తిరిగితే ...'

గోపాలం గట్టిగా నవ్వేడు.

"నువ్వూ, నేనూ ఉండగానా! ... చూ మాధవరావ్! ఈ క్షణం నించీ నువ్వూ నేనూ రెండు కళ్ళలాగ అయిపోదాం... స్వీట్ నెస్ ఉన్నంతసేపు మంచి పని చెయ్యం .. ఆనందంగా హృదయంలో నవ్వుకోవడంతప్ప ..పదు రాగానే మనం కలుగజేసుకుని అక్కడే అంతా ముగిస్తాం.... కెమిస్ట్రీ సీకులెరిసే చెప్పేవాడని కాని .. "

"నాకు తెలీదులే ... అయినా అర్థం అయిందిలే!" అన్నాడు మాధవరావు.

బ్రెయిన్ డ్రెయిన్ గురించీ ఈ దేశపు అవసరాలని గురించీ కెమికల్ ఇంజినీరింగ్ గురించి గోపాలం ఉపన్యాసమిస్తుండగానే కారు కొండమీదకి ఎక్కివచ్చింది

కారు దిగి శేఖర్ నమస్కారం చేసి. "ఇదేనా నీ ఆశ్రమం మావయ్యా .... ?" అన్నాడు చుట్టూ చూస్తూ.

కొండవాలుగా ఉన్న ఆ ఇంటి ప్రాంగణంలో ... చుట్టూ లోయలూ, ఇతర పర్వతాలూ, చరియలూ. క్రిందన పచ్చటి పొలాలూ కనిపిస్తున్నాయి.

"అవును శేఖర్! నీకు నచ్చిందా?" అన్నాడు మాధవరావు.

"అద్భుతంగా ఉంది మావయ్యా!" అంటూ, అప్పుడే బయటికొచ్చిన గోపాలరావుగారిని చూసి. నమస్కారం చేసి, "మీ రెవరో నాకు తెలుసునండీ!" అన్నాడు శేఖర్.

"అంటె నాకంటె ఎక్కువ తెలుసన్నమాట!" అన్నాడు గోపాలం.

శేఖర్ నవ్వి ఊరుకున్నాడు. మరొకసారి సంతృప్తిగా ఇల్లంతా చూసి. "ఆశ్రమంఅంటే ఏదో పర్ణశాల అనుకున్నానండీ! ఇంత గొప్పగా ఉంటుం దనుకోలేదు" అన్నాడు

మాధవరావు అతన్ని లోపలికి తీసికెళ్ళేడు. శేఖర్ మరింత ఆశ్చర్యపడ్డాడు. లోపల అంతా చాలా ఆధునికంగా ఉంది. - ఫ్రిజ్ రేడియోగ్రాం, చిన్న బార్ ... గదులు.

"ఈ ఆశ్రమం పేరులే శేఖర్ మా ... కోరికలేం లేవు- అందుకో ... మా ... నెలకోసారి మద్రాసువెళ్ళి ఒక రోజు ఉండి తిరిగి వొచ్చేసరికి ... వెళ్ళి స్నానం చెయ్యి. భోజనం చేద్దూగాని" అన్నాడు గోపాలం.

"ట్రెయిన్‌లో భోజనం చేశానండీ!" అన్నాడు శేఖర్.

"ఓ! ఆశ్రమం అని భయపడ్డావన్న మాట! ...పోనీలే కాఫీ తాగుదూగాని — నాయర్ ఇక డీలు చేస్తే మళ్ళీ మరిది ...వు" అన్నాడు మాధవరావు.

అతనటు వెళ్ళగానే మాధవరావు ... గా చూశాడు.

గోపాలం తల క్రిందికీ మీదికీ ఊపేడు. ...గా. "ఇతను దేశానికి అవసరమయిన మనిషి అని అతని రికార్డు చూసి అన్నాను ... ఇతను ... మనిషి" అన్నాడు.

మాధవరావు అంగీకరించేడు అవును.. ఇతను దేశంవొదలి ... దేశానికి నష్టం కాని ... అన్నాడు

"చూద్దాం ... అతను ఎంత గట్టిపట్టు పట్టినా వదిలించే ఉపాయం ఉంది ... మరి బాణం సిద్ధం చేశాం.. చూదాం!" అన్నాడు గోపాలం.

"అటు మబ్బులు కమ్ముకుని వొస్తున్నాయి—" అన్నాడు మాధవరావు.

"గుడ్! అదీ మంచిదే!" అన్నాడు గోపాలం.

నాలుగు దాటే దాకా ఆ ముగ్గురు అవీ ఇవీ చర్చించుకున్నారు... శేఖర్ ... దేశం వెళ్ళడం విషయంలో పూర్తిగా ... ఉన్నాడని. వొచ్చే నెలలో ... బయలుదేరే ... ఖరారు అయిపోయాయనీ ... స్పష్టం అయింది. మాధవరావూ గోపాలం దేశ భక్తిని గురించీ, ... దేశపు అవసరాలని గురించీ చూచాయగా అని చూసినా. శేఖరం చిరునవ్వులో." ఇలాగ ... దేశం వాళ్ళు రెండు చేతులు చాచి నన్ను ఆహ్వానించేరు కాని మన యూనివర్సిటీకి ఒక్కరు నన్ను పిలిచారా?' అనిజవాబిచ్చేడు

"నువ్వు ఎక్స్‌ప్లెయిన్ చెయ్యి ..."

"ఎందుకు చెయ్యాలి" — అక్కడ ... వచ్చేసినే వొచ్చిందా?"

"మరి మన దేశం?..."

"నేనెక్కడ ఉంటే అదే నా దేశం...."

ఆ చర్చ అంతటితో ముగిసింది — నాలుగున్నరకి గోపాలం ఆశ్చర్యంగా టైము చూసుకుని, "అరే! — రైలువొచ్చే టైమయింది!" అన్నాడు.

"అవును — నేనూ మరిచిపోయాను... అటు వర్షం కూడా పడుతోంది. నువ్వెళ్ళగలవా, నేను వెళ్ళనా?" అన్నాడు మాధవరావు.

"నీకన్న ఏమంత పెద్దవాణ్ణి కాదులే — కాకపోతే నువ్వు ఏభైల్లో ఉన్నావు — నేను అరవైలో ఉన్నాను .... ఈ కీళ్ళపట్లే లేకపోతే. నడిచైనా సరే వెళ్ళి ఉండేవాడిని!" అన్నాడు గోపాలం.

"బాధ లేదులే. నే వెడతాగా!...." అని మాధవరావు బయలుదేరబోతుంటే. శేఖర్. "ఏమిటండి, స్టేషనుకెందుకు!" అన్నాడు.

"ఏమీ లేదయ్యా! మా తమ్ముడిగారి అమ్మాయి వొస్తూంది— స్టేషనుకి వెళ్ళాలి—చూడు. దానికీ మాధవరావెంత గొడవచేస్తున్నాడో! అతని బీరుకి ఆలస్యం అవుతుందని బెంగ!" అన్నాడు నవ్వుతూ.

శేఖర్ కూడా నవ్వుతూ. "స్టేషన్‌కి వెళ్ళి ఏం చెయ్యాలో చెపితే నేను వెళ్ళివొస్తాను అన్నాడు.

"నిజంగా?" ... అన్నాడు గోపాలం.

"తప్పకుండా!" అన్నాడు శేఖర్.

"అయితే వెళ్ళి గీతని తీసుకురా .... నేనేమో కొంచెం అలసటగా ఉండి రాలేదని చెప్పు...."


"గీతని ఎలాగ గుర్తుపట్టేదీ?"

"డోంట్ వర్రీ ... ఈ స్టేషన్లో అంత మంది దిగరు."

శేఖర్ స్టేషనుకి వెళ్ళేసరికి రైలు రావడానికింకా అరగంట వ్యవధి ఉందని తెలిసింది.

స్టేషనులో ఇద్దరు ముగ్గురు ప్రయాణీకులకన్న లేరు. రోజుకి నాలుగుసార్లు అటు నించి రెండూ, ఇటునించి రెండూ పేసింజర్ ట్రెయినక్కడ ఆగుతాయని. ఆ స్టేషను సగటు సముద్ర మట్టానికి ఆరు మీటర్ల ఎత్తున ఉందని తెలుసుకున్నాకా, అక్కడ ప్లాట్‌ఫామ్ టికెట్టు దొరకదని తెలుసుకున్నాకా అతను అటూ ఇటూ తిరిగి ఒక చెట్టుక్రింద బెంచీమీద కూర్చున్నాడు. అతనికి అంతా కొత్తగా వుంది. పట్టణ జీవితం తరువాత ఈ ప్రశాంతమూ. తీరుబాటూ. నిశ్శబ్దంలాటి శాంతి అతనికి అర్థంకాని అనుభవం ఏదో ఇచ్చాయి.

అతను రానున్న రైలుని గురించీ, అందులో దిగే గీతని గురించీ ఆలోచించలేదు. రైలు రాగానే ఆ విషయాలు వాటికవే పరిష్కారమౌతాయని అనుకుని, అతను తాను చదువుతూ ఉన్న ఒక పుస్తకంలోని జటిలమైన సమస్యని గురించి ఆలోచించసాగేడు. పుస్తకం చూడనక్కర



"ప్రమద — ప్రమిద"

చిత్రం : ఇ. గోపాలరావు. (పొన్నూరల్లు)

లేకుండానే అతనికి ఆ సమస్య పూర్తిగా జ్ఞాపకం వొచ్చింది.

చాలా మంచి ఫలితాలు మనస్సులోకి వచ్చే టైముకి రైలు రొద చేస్తూ రానే వొచ్చింది. అతని దగ్గిర కాగితంలేదు. చిరాకుపడి, లేచి ప్లాట్‌ఫామ్‌మీద నడిచాడు.

గోపాలరావుగారి అంచనాలు తారుమారయ్యేలాగ ఆ రైలు మేల్ లోనించి పదిమందికి ఎక్కువగానే దిగేరు. కాని, అన్ని విషయాల్లోనూ ఆయన అంచనాలు తారుమారు కాలేదు ... అక్కడి ముగ్గురు నలుగురు స్త్రీలలోనూ ఒక్కరే గీత అయి ఉండాలి.

అతనామెవైపు త్వరగా నడిచాడు. ఎర్రటి లెదర్ కేసూ. ఆ రంగు బేగ్ పక్కన ఆమె నిలబడి బిత్తరపోయినట్టు చుట్టూ చూస్తూంటే శేఖర్‌కి ఒక్క క్షణం ఏదో ఆలోచన వొచ్చింది. అది కాగితంమీద రాసుకునే ఆలోచన కాదు. మనస్సులో దాచుకునే ఆలోచన.

ఎనలైజ్ చెయ్యాల్సిన కొత్త సాల్టుని చూసినట్టు శేఖర్ గీతని రెండు నిమిషాల కాలం గమనించేడు. ఆమె రియాక్షన్లు అతనికి కొంచెం నవ్వు తెప్పించాయి. అలాగ భయపడిపోతుం దెందుకని? ఈ చిన్న స్టేషన్లో ఆమెకి ప్రమాదం ఏమీ జరగదని తెలీదూ? చుట్టూ చూడాలని ప్రయత్నించీ జాగ్రత్తగా చూడదేం? తానింత దగిరగా నిలబడి అంత దీక్షగా ఆమెవైపు చూస్తూంటే తనని అసలు చూడకుండా జాగ్రత్తపడి ఆమె అటూ ఇటూ చూస్తుందేం?

రైలు వెళ్ళిపోయింది. శేఖర్ మరో అడుగు ఆమెవైపువేసి. "మీ పేరు గీత అనుకుంటాను" అన్నాడు.

ఈసారి ఆమె చూపిన రియాక్షన్ అతన్ని కొంత సంతోషపెట్టింది. గీత కళ్ళు మరి కొంచెం పెద్దవయాయి .... ముఖంలో కాంతి వొచ్చింది.

"మీరు ... ఎవరు?" అంది కొంచెం గాభరాగా. అలాటి గాభరా అంటే నచ్చని అతని మనస్సుకి ఈ గాభరా ప్రియంగా లేదు.

"శేఖర్— అంటే మీ చిన్నాన్న గోపాలరావుగారి స్నేహితుడు మాధవరావుగారి మేనల్లుడిని — ఈ రోజునించీ నేనూ ఆశ్రమంలో తాత్కాలికంగా ఉంటున్నాను .... మీరు గీత అయితే. నాతో రండి — అనేక కారణాలవల్ల గోపాలరావుగారు రాలేకపోయారు — అసలు కారణం — "

అతను ఆగిపోయాడు. ఆమె రియాక్షన్ లేకాక తనలోనూ కలుగుతోన్న రియాక్షన్ అని గమనించి అతనాశ్చర్యపడ్డాడు. ఇంతగా మాటలాడడం అతనికి అలవాటులేని పని.

గీత నవ్వింది.

ఆమెకూడా కెమిస్ట్రీయే చదువుకుంది కాబోలు!

"నేను గీతనే—"అంది.



అతను ఏమీ అనకపోవటం చూసి తానే, పోర్టర్‌ని పిలిచి సామాను ఇచ్చి గేటులోంచి బయటికి నడిచింది.

ఇద్దరూ కారులో కూర్చున్న తరవాతగానీ, శేఖర్ మళ్ళీ మాట్లాడలేదు. కొత్తరకం సమస్యలూ, ఆలోచనలూ అతన్ని బాధపెడుతున్నాయి.

"మీరిక్కడ కొంతకాలం ఉంటారా?" అన్నాడు మళ్ళీ సంభాషణ ప్రారంభిస్తూ.

"నాలుగైదు రోజులు చిన్నాన్నకి నన్ను చూడాలనిపించినప్పుడల్లా వొస్తాను. ఈసారీ అలాగే," అంది గీత.

తనని గురించి గీత అడగలేదు.

అడిగితే బాగుండు అనిపించింది శేఖర్‌కి ఆమె ఏం చదువుతుందో ఏం చేస్తోందో— అలాటి ప్రశ్నలు వెయ్యాలనిపించింది అతనికి. కాని, రోడ్డుకి అటు వేపు ప్రకృతి సౌందర్యాన్ని శ్రద్ధగా చూస్తూన్న గీతని డిస్టర్బ్ చెయ్యాలనిపించక, అతను నిశ్శబ్దంగా కూర్చున్నాడు. మిగిలిన ఇరవై నిమిషాలలోనూ గీత ఒకటి రెండుసార్లు ఇటువైపు కూడా చూసినా, మొత్తంమీద ప్రకృతి సౌందర్యం అటువేపే ఎక్కువ కాబోలు అనుకుని. అదీ నిజమేనని తనకి తానే సమాధానం చెప్పుకున్నాడు శేఖర్.

కారు దిగేసరికి మాధవరావూ గోపాలం తన ఉనికినే మరిచిపోయినట్టు గీతని చుట్టుముట్టేరు. కుశల ప్రశ్నలూ. గీత తండ్రి క్షేమసమాచారాలూ విచారించడం అయ్యాక రైలు ప్రయాణం గురించి ప్రశ్నలు వేశారు ఇరుకుగా ఉందా? లేదు కదా? ధూళి. పొగ బాధపెట్టేయా? వేడి ఎక్కువగా ఉందా?

"ఏమీలేదు చిన్నాన్నా! ఇంతా చేస్తే నాలుగు గంటలు ప్రయాణం కదా!" అంది చిరునవ్వుతో గీత.

"అవునులే. నీ కలవాటు లేదుగదా! ఎప్పుడైనా ఒక్కదానికి తప్ప నువ్వు ప్రయాణం చేసే వెక్కడికి?" అని, ఏదో జ్ఞాపకం వొచ్చి, "రైలు దిగ్గానే శేఖర్ నిన్ను గుర్తుపట్ట గలిగాడా?" అన్నాడు మాధవరావు.

"ఓ! అంటే ముందర ఇంకెవరినో చూసి ఆవిడని చూస్తూ ఉండిపోయినా, చివరకి ..."

అటు కుర్చీలో కూర్చుని ఏదో మాగజైన్ తిరగవేస్తూన్న శేఖర్ కొంచెం ఆశ్చర్యపడి తల ఎత్తి చూసి. గీత తనవైపు చూడకపోవడం గమనించి మళ్ళీ పుస్తకంలో పడ్డాడు.

"అది ఒక్క నిమిషమేలెండి! ఆవిడెవరో నలుగురు పిల్లలతో దిగింది- అంచేత బహుశా నేను కానని అనుకుని ఉంటారు. మరో నిమిషంలో నన్ను పలకరించారు. అసలు ఏమీ బాధలేదు" అంది గీత.

శేఖర్ హఠాత్తుగా లేచి తన గదికి వెళ్ళిపోయాడు వెళ్ళి కాగితాలు తీసుకుని తదేకంగా పని చెయ్యడం మొదలుపెట్టేడు.

బయట వర్షం పడుతుంది చీకటి పడింది. నాగరికత నించి దూరంగా ఉన్న ఆ బంగళాలో వర్షపు శబ్దాలు తప్ప మరేమీ వినబడడంలేదు.

# తుది లేని ఆది

ఇది కావాలి తుది
కరిచే ఆకలికి.
ఉరికే రక్తం నడుమును
విరిచే ఆవిరికి.

ఇది కావాలి ఆది
గెలిచే సామ్యానికి.
నియంతలకు ఎదురొడ్డి
నిలిచే ప్రజాస్వామ్యానికి!

ఇది కావాలి తుది లేని ఆది
సమతకు నమస్కరించిన మమతకు
ప్రజను మనసా వహించిన ప్రభుతకు.

నిర్దుష్ట ధ్యేయానికి
నివురు గప్పని న్యాయానికి.

—డాక్టర్ సి. నారాయణరెడ్డి

---

రెండుగంటలు మరో ధ్యాసలేకుండా పని చేస్తోన్న శేఖర్ తల ఎత్తి చూసేసరికి తననే తదేకంగా చూస్తూ కిటికీ దగ్గర నిలబడి ఉన్న గీత కనిపించింది.

"కూర్చోండి" అన్నాడు శేఖర్.

"మీకు డిస్టర్బన్స్ కలిగించాను." అంది గీత.

"మీకు నేనూ అంతే చేశానుగా!— ఎంత సేపటినించి ఆ కిటికీ లోంచి చూస్తున్నారు!"

"పావుగంట...."

ఇదరూ కూర్చున్నారు.

ఇద్దరికీ మాటలాడుకోవాలని ఉంది, ఎన్నో ఎన్నో— కాని, అవన్నీ ఎలాగ చెప్పాలో ఇదరికీ తెలీదు.

చివరికి శేఖర్ ఆమెని గురించి అడిగాడు. తాను బోటనీలో డిగ్రీ వొచ్చాక చదువు మానేసిన సంగతి, తన కాలేజి, తన స్కూలూ, వాళ్ళ ఊరూ. అన్నిటినీ గురించీ చెప్పింది గీత. ఆమె ఆగినప్పుడల్లా శేఖర్ ఏదో ఒక ప్రశ్న వేసి ఆమెని మాటలాడిస్తూ వొచ్చాడు. అదొక ఆటలాగ ఉంది— చక్కని ఆట.

ఆ తరవాత ఆమెవొంతు. ఎవరికీ చెప్పని సంగతులన్నీ తాను ఆమెకి చెప్పడం శేఖర్‌కి ఆశ్చర్యంగా ఉంది. ఆమె ఏ ప్రశ్న వేసినా దానికి అవసరమైన సమాధానమే కాక, ఇంకా ఎన్నో అనుకోకుండానే అతను చెప్పి. ఆశ్చర్యపడ్డాడు.

పది దాటుతోంటే మాధవరావు "వాళ్ళిద్దరూ ఇప్పుడప్పుడే వొచ్చేలాగ లేరు" అన్నాడు.

అప్పటికి వాళ్ళు రావలసిన రెండు రొట్లు ఎక్కువ అయాయి. తొమ్మిదికి తినుకోవాల్సిన డిన్నరుకి పది అయినా వాళ్ళు లేవలేదు.

గడియారం చూసి. "ఇంక చాలులే - మన ప్రయోగంలో మొదటి భాగం అనుకున్న కన్న విజయవంతంగా జరిగింది. నాయర్ని వెళ్ళి వాళ్ళని డిన్నర్‌కి పిలవమను" అన్నాడు.

జీవితంలో ఒక హద్దుదాకా దూరం ఎక్కువైనకొద్దీ ఆకర్షణ హెచ్చుతుందనే సిద్ధాంతం అతనికి బాగా తెలుసును

ఆ తరువాత రెండు మూడు రోజులూ ఆ నలుగురికే చాలా సంతృప్తిగా గడిచాయి.


ఆ రోజుల్లో శేఖర్ కెమిస్ట్రీకన్న గీతని గురించి ఎక్కువగా ఆలోచించేడు. వర్షం పడి తడిసిన ఆ కొండల్లో వాళ్ళిదరూ రోజూ గంటలకొద్దీ గడిపేరు. శేఖర్ కొంత బోటనీ కూడా నేర్చుకున్నాడు. గీతకి కెమిస్ట్రీ మీద అనురక్తి చాలా ఉందని అతను తెలుసుకుని సంతోషించేడు.

ఆశించని ఈ పరిణామం వాళ్ళిద్దరికీ ఇచ్చిన సంతృప్తికన్న పెద్ద వాళ్ళిదరికే ఎక్కువ సంతృప్తిని ఇచ్చింది. గోపాలం, మాధవరావు ఒకరినొకరు అభినందించుకున్నారు- ఇంక ఫరవాలేదనుకున్నారు.

"అయితే, మా అమ్మాయంటే ఏమనుకున్నావు?" అని కాస్త గర్వపడ్డాడు గోపాలం. "అందుకే ఈ ప్లాను వేశాను!" అన్నారు పైప్ సంతృప్తితో పీలుస్తూ.

"అవును ఎక్సలెంట్!" అని, "కాని. రాబోయే అధ్యాయంలోనే అంతా సవ్యంగా జరగాలి..." అన్నాడు మాధవరావు.

"నేను గీతతోనూ. మా అన్నయ్యతోనూ మాట్లాడేను కదా! అతను దేశంమాట దేవుడెరుగును ఆ పూరే వొదిలి వెళ్ళనంటాడు. గీతకి వాడంటే ప్రాణం! తల్లిలేని పిల్ల కదా ఆ తండ్రి చెప్పిన మాట జవదాటే ఉద్దేశం




కూడా దానికి రాదు. పైగా నాకు ప్రామిస్ చేసింది." అన్నాడు గోపాలం.

"గుడ్, గుడ్... మరి ఇప్పటిదాకా ఏం జరిగిందో అడిగావా? గీతకీ శేఖర్‌కీ మధ్య ఈ విషయం అసలు చర్చలోకి వచ్చిందా" అన్నాడు మాధవరావు.

"వచ్చిందోయ్, వస్తుంది. రేపు వాళ్ళిద్దరూ చెరోవేపూ వెళ్ళిపోవాలి కదా. ఈ లోపున మీ వాడు ఏదో ఒక విధంగా ఈ ప్రశ్న అడక్కపోతే—"

కొంచెం పౌరుషంగా "అంత చేతగాని వాడుకాదు శేఖర్!" అన్నాడు మాధవరావు

"అవుననుకో... కాని మా అమ్మాయి అతన్ని ఎలాగ ఆడిస్తోందో చూశావుగా! అన్నీ చెప్పేము కనక ఆ పిల్ల కావలసినది చేస్తుందిలే." అన్నాడు గోపాలం

శేఖర్, గీత ప్రయాణమై వెళ్ళేరోజు ఉదయం గోపాలం గీతని పిలిచి "ఏమమ్మా... ఏమంటాడు శేఖర్? అన్నాడు.

గీత కొంచెం సిగ్గుపడి, "అది అంతగా చర్చలోకి రాలేదు" అంది.

"మరి ఇన్నాళ్ళూ దేని గురించి చర్చ జరిగింది?" అన్నాడు గోపాలం

గీత చిరునవ్వుతో జవాబివ్వలేనట్టు అతని వైపు చూసింది. అతనిమీద జాలి ఏమైనా ఆ చిరునవ్వులోనూ నిశ్శబ్దంలోనూ ఉండి ఉంటే, గోపాలం అది గమనించలేదు ఈ వారం రోజులూ వాళ్ళ యవ్వన జీవితాలలో ఒక తియ్యటి పిక్చర్‌ను కలిసి చిత్రించుకున్నారు. జీవితంలో వాళ్ళిద్దరూ కలుసుకోవడం ఇదే మొదటిసారి అయినంత మాత్రాన వాళ్ళ మాట్లాడుకోవడానికి అనంతమైన విషయ సూచిక ఉండబోదనీ మాటలు నేర్చిన ప్రేమికులకు మాత్రమే చెప్పగలిగి ఉన్నా. ఆ భావం చూచాయగా గీత మనసులో మెదిలింది. మొదటి సారిగా గోపాలం మాత్రం ఓడిపోయిన బాధ పడ్డాడు.

అంతా విని మాధవరావు కూడా ఇంత విజయవంతంగా నడచిన తమ ప్లాను ఒక్కసారి భగ్నమైపోయిందని బాధపడ్డాడు. కాని, ఆశ వదలకుండా, శేఖర్‌ని పిలిచి మాటలాడాడు.

"ఇవాళే వెళ్ళిపోవాలా, శేఖర్?" అన్నాడు

"అవును మామయ్యా!— మద్రాసు వెళ్ళి వీసా పాస్‌పోర్ట్ అన్నీ చూసుకోవాలి. రేపు ఉదయం ఎనిమిదికే కాన్సులేట్‌లో అపాయింట్‌మెంట్ ఉంది!

నిమిషం తరువాత, "మరి గీత ఏమంటుంది? అన్నాడు మాధవరావు. అంతకన్నా సూటిగా ఎలాగ అడగాలో తెలీక.

"ఈ సాయంత్రం వెళ్ళిపోతుంటే కదా!"

"అవును... మంచి అమ్మాయి కాదూ?"

"అవును - ఈ వారం రోజులూ వండర్‌ఫుల్‌గా గడిచిపోయాయి నాకు! చాలా ఇంటరెస్టింగ్ గర్ల్!" అన్నాడు శేఖర్.

ఆ తరవాత సంభాషణ సాగలేదు.

ముందర గీత వెళ్ళిపోతోంటే ముగురూ ఆమెతో స్టేషన్‌కి వెళ్ళారు. దారిలో గీతా, శేఖర్ ఏమీ మాటలాడుకోలేదు. ఇద్దరూ గమనించి, ఇంటికి రాగానే, ఇద్దరూ "ఫెయిల్యూర్!" అని నిర్ధారించుకున్నారు.


ఆ సాయంత్రం గీత కూడా వెళ్ళిపోయింది.

మర్నాడు గోపాలం, మాధవరావూ — ఇద్దరూ ఏదో నేరం చేసుకున్నట్టు ముభావంగా ఉండిపోయారు.

చివరికి గోపాలం, "మాధూ! మనమేమీ నేరం చెయ్యలేదు. వాళ్ళిద్దరి మంచికే ఒక ప్లాను వేశాం- సాగలేదు. అంతే-పూర్తిగా మరిచిపో. ఇంక మనం ఆ ప్రసక్తి లేకుండా ఉండాలి" అన్నాడు రెండు గ్లాసుల్లో బీరు పోస్తూ.

"అవును. ముందు మనం దేవుడి






పాత్ర మాత్రం మళ్ళీ తిసుకోకూడదు... ఆ ప్రసక్తి తేవొదు" అన్నాడు మాధవరావు.

తరువాత రెండు రోజులు ఆ ప్రసక్తి వాళ్ళిదరి మధ్యా రాలేదు – ఆ తరువాత ఒక నాడు గోపాలం చాలా సేపు నిశ్శబ్దంగా కూర్చుని, చివరికి "చూడు మాధవరావ్! ఒక కన్వెషన్ చేస్తేగాని నాకు మనశ్శాంతి లేదు" అన్నాడు.

"ఏమిటీ?" అని అడిగాడు మాధవరావు.

"నువ్వు రెండు నాళ్లు అన్నావు - మనం దేముళ్ళలాగ ప్రవర్తించకూడదని–'

మాధవరావు తల ఊపేడు.

"నేను చాలా ఆలోచించేను. అటు వాళ్ళిదరూ ప్రేమించుకోవాలనీ. ఇటు శేఖర్ ఇండియాలోనే ఉండాలనీ మూడోది మా అన్నయ్యా గీతకి దూరం కాకూడదని ఇన్నింటిని మనస్సులో పెట్టుకున్నాం..."

"అవును."

"శాంతితో ఆలోచిస్తే నువ్వు అన్నదే నిజమనిపిస్తుంది ఎన్ని ఎడరాట్లు, బాధలూ భరించలేదు నువ్వూ నేనూ! ఈ మూడు జరగకపోయాయని కాదు కాని నా నిజమైన బాధ వీళ్ళ జీవితాలని నా కోరిక ప్రకారం మలచలేకపోయామని నువ్వన్నది నిజం."

గొంతుక సవరించుకుని "అలాటి కన్ఫెషనే నేనూ చేదామనుకున్నాను గోపాలం!" అన్నాడు మాధవరావు.

"ఇద్దరం కలిసి ఓడిపోయాం!" అన్నాడు గోపాలం.

దానితో ఇద్దరికీ శాంతి కలిగింది. వర్షం కురిశాక గాని ఆకాశానికి బరువు తగ్గదు.

ఆ తరవాత మిత్రులిదరు మళ్ళీ స్థాయికి వొచ్చారు రెండు రోజుల తరవాత గోపాలానికి వొచ్చిన ఉత్తరంకూడా వాళ్ళని అంతగా బాధ పెట్టలేదు. అది గోపాలానికి వాళ్ళ అన్న రాసేడు. శేఖర్‌కి గీతని ఇదామని ఉందనీ, ఈ విషయంలో అంతా సుమారుగా ఖాయం అయినట్టేననీ సంతకం కింద్నని, "నేనూ వాళ్ళతోనే ఉంటాను — శేఖర్ నా అభిప్రాయాలన్నీ మార్చేశాడు!" అని వుంది. గోపాలం అనుకోని ఈ పరిణామానికి ఒక్క నిట్టూర్పు విడిచాడు.

ఆ తరవాత మరో పదిరోజులకి హఠాదుగా శేఖర్ వొచ్చాడు. ఇద్దరూ చాలా ఆశ్చర్యపడారు.

"మిమ్మల్ని పెళ్ళికి పిలవడానికి వొచ్చాను అన్నాడు శేఖర్. ఆ నాలుగో రోజునె ముహూర్తం.

ఇద్దరూ అతన్ని ఆశీర్వదించేరు.

"గీతని నేను చూడడం మీ వలనే" అన్నాడు శేఖర్. అతని ముఖం వెలిగిపోతూంది. కొన్ని వివరాలు చెప్పకుండా ఉండలేకపోయాడు. అతనూ గీతా ఇక్కడించి వెళ్ళేక ఎన్నిసార్లో ఎలాగ కలుసుకున్నదీ అన్నీని

గోపాలానికి నోరు చేదెక్కినట్టు అనిపించింది.

"వాళ్ళిద్దరికీ పాస్ పోర్టులూ, వీసాలూ వచ్చేశాయా?" అన్నాడు.

శేఖరం నవ్వాడు. "అవును వొచ్చాయి. వొచ్చేవారం ప్రయాణమని ఇంత తొందరగా ముహూర్తం కూడా పెట్టేరు!" అన్నాడు.

ఆ నవ్వు వాళ్ళకి అర్థం కాలేదు.

"కాని, అంతా వేస్ట్ అయింది" అన్నాడు శేఖర్ అప్పుడే జ్ఞాపకం వొచ్చినట్టు.

"అదేమిటి?"

"గీత బాధపడలేక రెండు యూనివర్శిటీలకి రాశాను. నా షరతులన్నిటికీ అంగీకరిస్తూ మొన్ననే టెలిగ్రాం వొచ్చింది. నిన్న రెండో టెలిగ్రాం!... అయినా ఆగాలని లేదు గాని. గీత ఉద్దేశం అడగాలని వెళ్ళేను."

"గీత ఏమంది?" ఇద్దరూ ఒక్కసారి అడిగేరు.

"గీతకి ఇక్కడ ఉండడం ఇష్టంలేదు. నేను అన్నానుకదా అని చివరికి అంగీకరించింది. ఇంక ఏదో ఒక యూనివర్శిటీ వాళ్ళకి జవాబివ్వడమే తరువాయి అందులో మీ సలహా కావాలి!"

తెలుసుకోగానే "నీ ఇష్టప్రకారమే చెయ్యమని నా ఉద్దేశం!" అన్నాడు గోపాలం.

"కరెక్ట్!" అన్నాడు మాధవరావు.

"నీ శ్రమ అంతా వృథా అయిందన్న ఒక్క విచారం తప్పితే నాకు చాలా సంతోషంగా ఉంది.' అన్నాడు గోపాలం.

"పాస్‌పోర్టుల విషయమేనా?" అన్నాడు శేఖర్.

"అవును!"

"అది వేస్టం కాదులెండి. హనీమూన్‌కి కాంటినెంటకి వెళ్దామని ఉంది. గీత ఒప్పుకుంటే. వేస్ట్ కాదు!" అన్నాడు శేఖర్.

గోపాలం ఏదో అనబోయి, మాధవరావు సైగ చూసి ఊరుకున్నాడు.

అతని నోరు మరికొంత చేదెక్కినట్టయింది. ★

